The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper
for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) MONDAY 23 10 38

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౧౨ } శా॥ శ ౧౮౬౦ శ్రీముఖనామసం॥ కార్తీక శు॥ ౪ సోమవారము ౨౪ ౧౦ ౩౮ ఫ { సంచిక ౮౬

హైదరాబాదు రైలుమార్గములు

నిజాం ప్రభువుగారికి వచ్చినవిధము

(ఒ విల్యమ్స్ రాయడ్-జోన్సు ~ వి ఇ)

ఇప్పుడు మ ఘ వ నిజాం సంస్థానపు రైల్వేలో చేరిన రైలుమార్గమును జూచినవారికి బ్రిటిషు వారి మూలధన సహాయముతో సంస్థాన ప్రభుత్వమునకును వాటాదార్లకును కూడ మేలు కలుగునట్టి సంస్థానము ఎట్లు వృద్ధిజెందగలిగినదో, స్వతంత్రమైన చక్కని పరిపాలనగల భారతసంస్థానము లాభకరమైన ఉద్యమములను ప్రారంభించి చేయుటకు ఎట్టి అవకాశము లుండునో ఎఱుకయగును కాగల దు. మ ఘ వ నిజాంగారి గ్యారంటి స్టేట్ రైల్వే కంపెనీ H E H the Nizams guaranted Stet Railway Company ౧౮౭౩ లో లండనులో ౨౦౦౦౦౦౦ పౌనుల మూలధనముతో స్థాపింపబడెను ఈ కంపెనీయొక్క హైదరాబాదు సంస్థానములో రైలుమార్గములను వేయించి రైళ్లను నడిపించుట మూలధనము వాటాలుగా విభజింపబడెను మ ఘ వ నిజాం ప్రభుత్వమువారు అనుమతి నిచ్చినందుకై తగినంత ప్రతిఫలము పొందిరి ఒడంబడిక ప్రకారము వడ్డీని చెల్లించిపెట్ట తర్వాత మిగిలిన లాభములలో ఒక భాగము కూడ వారికిచ్చునట్లు ఏర్పాటు చేసికొనబడెను మ ఘ వ నిజాంప్రభుత్వమువారుకూడ మూలధనములో అర్ధభాగము కొంతమైనను వాపస చ్చుటకు అంగీకరించిరి

అట్లేర్పడిన ఇంగ్లీషుకంపెనీ అప్పటికుండిన ఒక రైలుమార్గమును తీసికొని వెంటనే ఇతరస్థలములకుగూడ మార్గములను వేయించుటకు ప్రారంభించెను కంపెనీ ౧౮౮౫ వరకు ఇట్లు రైలు మార్గముల వేయించి రైళ్లను నడిపించుచుండెను అంతట ఆర్థికమంత్రిగానుండిన సర్ జార్జికాసన్ వాకర్ దొరగారి సలహాతో మ ఘ వ నిజాం ప్రభుత్వమువారు అది మొదలుకొని ఆ రైల్వేలకు కావలసిన పెట్టుబడి ఖర్చులన్నింటిని తామే సంస్థాన ద్రవ్యమునుండి భరించుటకు నిశ్చయించుకొనిరి కాబట్టి అదిమొదలు కంపెనీ రైలుమార్గములను నిర్మించుచు రైళ్లను నడిపించుచుండినను ధనము వలన మాత్రము మూలధనము ఈయబడలేదు ౧౯౩౦ లో మ ఘ వ నిజాంగారి ప్రభుత్వము ఈపద్ధతినికూడ మార్చుటకు నిశ్చయించెను

అప్పుడు మంత్రివర్గమందు యిప్పటివలెనే సర్ అక్బర్ హైదరిగారు ఆర్థికసభ్యులుగా నుండిరి వారు ౧౯౨౧ నుండి సంస్థానములో నుండి రైల్వేల ఆర్థిక విషయములను ప్రత్యేకముగా, పరిశీలన చేసియుండిరి ప్రభుత్వమువారిచ్చిన అప్పునకు వచ్చు వడ్డీ కంపెనియొక్క ఆదాయమంతటితో కలిపి పైనను మొదలు గ్యారంటి వడ్డీగా యీయబడిన అప్పునకును చెల్లింపబడు మొత్తముపైనను ఇంగ్లీషువారు విధించు పన్ను పెద్ద భారముగా నుండెను అప్పుడు అట్టిపన్ను సంవత్సరమునకు ౧౫౪౦౦౦ పౌనులగుచుండెను తమ ఋణము ఇట్లు చెల్లింపవలసిన అవసరము లేకుండ జేయుటకై ప్రభుత్వమువారు రైల్వేలను సంస్థానవశము చేసికొనవలెనని సర్ అక్బర్ హైదరిగారు సలహానిచ్చిరి అట్లే కంపెనీతో రైలుమార్గమును కొనుటకు సూచన చేయబడెను అందుకు కంపెనీకూడ అంగీకరించెను ౧౯౩౦ ఏప్రిలు ౧ నాడు రైల్వేలు సంస్థానవశము చేయబడెను ఇంగ్లీషు కంపెని కూడ రైల్వేల వ్యవహారము నుండి విరమించుకొనెను

రైల్వేలను వశముచేసికొన్న వెంటనే మ ఘ వ నిజాం ప్రభుత్వమువారు తమ పక్షమున వాటిని నిర్వహించుటకుగాను రైల్వేబోర్డు నొకదాని నేర్పరచిరి ఆబోర్డు కొంతవరకు ఇండియాలోను కొంతవరకు లండనులోను పనిచేయుచున్నది ఈ రైల్వేకు కావలసిన స్టోర్సును ఇతర వస్తువులను (ఇండియాలో దొరకనివి) అధికముగా లండనులో నుండు బోర్డుకమిటీని మూలమున కొనబడుచున్నవి బోర్డుకు ప్రెసిడెంటు మ ఘ వ నిజాం ప్రభుత్వమందు ఆర్థిక రైల్వే మంత్రియగు సర్ అక్బర్ హైదరిగారు లండను బోర్డు సభ్యులలో ఛైర్మన్ అగు సర్ అర్ యస్ హాయత్ గారు ఒకరు వీరు రైల్వేను ప్రభుత్వమువారు కొనుటకు పూర్వము డైరెక్టరుగానుండి సర్ రెజినాల్డు గ్లాన్సీగారు ఇండియా కౌన్సిలులో నియమింపబడగానె వారిస్థానమున ఛైర్మనుగా వచ్చిరి మేనేజింగు డైరెక్టరు ఒ డబ్ల్యు యడ్ జోన్సుగారు వీరు మొదలు రైల్వే ఏజెంటుగా నుండిరి ఒకప్పుడు ఇండియా కౌన్సిలులో ఆర్థికసభ్యులుగా నుండిన సర్ జి ఎ మ్యూరియల్గారును జి ఒ ఎ రైల్వే ఏజంటుగానుండి చాలించుకొన్న డి యస్ బర్ను గారును తక్కిన సభ్యులు

౧౯౩౦లో ఇంగ్లీషు కంపెనీకిని ప్రభుత్వమునకును గల సంబంధము అంతమయ్యెను ౫౮ పండ్లకాలము ఆ సంబంధమువలన యిరువురికిని లాభము చేకూరెను ప్రభుత్వమువారు సంస్థాన ద్రవ్యము నుండి రైల్వేలను వేయించుటకు ఖర్చుభరింప వీలులేనప్పుడు వారికి రైల్వేలవల్ల కలుగవలసినలాభములు సమకూరెను కంపెనీ పాలించబడదశలో గ్యారంటీ వడ్డీకిగాను అధికమైన ద్రవ్యమును చెల్లింపవలసి వచ్చుచుండెననుమాట వాస్తవమే అయినచో తర్వాతవచ్చు లాభములో భాగము ఆ నష్టమును అభివృద్ధి భర్తీ చేయుచుండెను ఇందువల్ల ప్రభుత్వము ౧౯౩౦లో కంపెనీ రైల్వేలనుండి మొత్తము ౨౦౦౦౦౦౦ పౌనుల లాభము పొందుటయేగా పన్నుపోను తక్కిన ఆదాయములో

సంవత్సరమునకు సుమారు ౩౦౦౦౦౦ పౌనుల ఆదాయమునకు హక్కుగల్గియుండెను. ౧౯౩౦ వ సంవత్సరము ౧ నాకు సర్ అక్బర్ హైదరిగారి ఏర్పాటు ప్రకారము రైల్వే కొనబడినను ముందు ఇదివరకు కంపెనీ యున్నప్పుడు సంస్థానము పెట్టిన పెట్టుబడి మొత్తము లెక్కవేయగా ౨౮౦౦౦౦౦ పౌనులుండెను. (అరుగుట మొదలగు నష్టములకు ౪౦౦౦౦౦ పౌనులు గ్రోసవేయబడెను) సంవత్సరాదాయము ౩౦౦౦౦౦ పౌనులనుండి ౯౦౦౦౦ పౌనులకు హెచ్చెను.

కంపెనీయొక్క స్థితియు అంత తృప్తికరముగానేయుండెను. అది ఉండిన ౬౭ పండ్లలో ౨౦౦౦౦౦౦ పౌనుల స్టాకు గల కొన్నవారికి లాభము పౌ ౨౫౩౭౮౦ వచ్చెను ౧౦౭౫౪౦౦౦ పౌనులు వడ్డీగా (స్టాకుగలవారికి నూటికి ౫ చొప్పున కూడా కలిపి) చెల్లింపబడెను. ౧౨౧౦౦౦ పౌనులు ఇంగ్లీషువారివన్న కాబట్టి ఆఖరుకు స్టాకు గలవారికి నూటికి ౩౧౧ చొప్పున చెల్లింపబడెను. అందులో నూటికి ౧౦౨ ఇదివరకు చెప్పిన లాభములలో ఒకభాగము. డిబెంచర్లు సమానమైన ధరకు పోగొట్టబడెను.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము రైల్వేసుతీసికొన్న తర్వాత దానిని వృద్ధిచేయసాగెను. ఇప్పుడు అది ౧౩౫౦ మైళ్లు గలదు. గతనాలుగు సంవత్సరములలో ౨౧౦ మైళ్లు రైల్వేలైను వేయబడెను. ఈ రైల్వేలవల్ల వచ్చు ఆదాయము ఆర్థిక దుస్థితివల్ల తగ్గినను వాటిని వేయుటకు మొదట పెట్టిన పెట్టుబడికి మంచి వడ్డీ వచ్చుచున్నది. సంస్థాన వశమందున్న రైల్వేలైనులకు పెట్టిన పెట్టుబడి రూ ౧౯౦౦ లక్షలకు పైగా నున్నది. పోయిన రెండుసంవత్సరములలో మొత్తము ఆదాయమువల్ల మూలధనముపై వేయింటికి ౮౧, వేయింటికి ౬౬ వచ్చెను.

ఆదాయములో ఖర్చు ౧౦ వేలలో ౫౫౪౧ లెక్కన జరుగుచున్నది. పాతసామాను తీసివేసి క్రొత్తదానిని వేయుటకును, యింకను అట్టిపనులకును "డిప్రీసియేషన్ ఫండు"నుండి ఖర్చు చేయబడును. ఈమధ్య ౧౦ నవీనతమైన యంజనులును ౨౦౦ స్టీలు బ్యాగన్లును ఇంగ్లాండు వర్కుషాపులనుండి సప్లై చేయబడినవి.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైలుమార్గములపై తేలికబరువుల మాత్రమే గొనిపోవ వీలగును. ఇండియాలో పెద్దలైను రైలుమార్గము లన్నిటికి లెక్కవేసి సరాసరిజూచిన అందులో ఈ సంస్థానముది నూటికి ౬౦ వంతు ఉండును. అట్లే చిన్నలైనుల సరాసరి లెక్కలో నూటికి ౭౫ వంతు ఉండును. ఆదాయములో మూడువాళ్ళలో రెండువాళ్లు సామానులవల్లను ఒకపాలు ప్రయాణీకులవల్లను వచ్చినవి. సామానుల వలన వచ్చు ఆదాయములో నూటిలో ౬౦ వ పాలు ధాన్యము, [illegible], చమురుగింజలు, ప్రత్తి వీనివలన వచ్చునవి.

ముఖ్యముగా వేయబడిన లైను హైదరాబాదు నగరమునుండి తూర్పు పడమరగా నున్న పెద్దలైను [illegible] సింగరేణి [illegible] వాడివద్ద జి. ఐ. పి. [illegible] యం. అండ్ యస్. యం. [illegible] సంబంధము కల్గియున్నవి. [illegible] హైదరాబాదునుండి ఉత్తరముగా గోదావరివారు ప్రదేశము పోవుగునను జి ఐ పి లైనుమీదనుండు మన్మాడువరకుగలదు. ఇది చిన్నలైనుగా వేయబడెను తర్వాత ద్రోణాచలంవద్ద యం అండ్ యస్ యం లైనుతో కలియుటకై దక్షిణమునకు పెంచబడెను.

అనేకసంవత్సరములవరకు ఉత్తరహిందూస్థానమునకును దక్షిణ హిందూస్థానమునకును మధ్య అనువైనమార్గము కలకత్తాగుండాగాని లేక బొంబాయిగుండాగాని మాత్రమే. అందువల్ల ౧౯౨౩ లో మ ఘ వ నిజాంసంస్థానపు రైల్వేవారు కాజీపేటనుండి ఎలార్షాకు పెద్దలైనుకు ఒక దానినివేసి పూర్తిచేసిరి. ఈలైను ఇప్పుడు మద్రాసునుండి ఢిల్లీ గ్రాండుట్రంకు యెక్స్ప్రెస్సు నడచుచున్నది. ఈమార్గములో ౩౦౦ మైళ్లును నాగపూరుకు పోవుటలో ౩౧౭ మైళ్లు నతగ్గుచున్నవి కాన్పూరుకున్ను మద్రాసుకున్ను మధ్య పంపబడు ధాన్యమంతయు ఇప్పుడు దేత్రోవ నడచుచున్నది.

చాలాకాలమునుండి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు రోడ్డు రైల్వే ప్రయాణములను పరస్పరానుకూలముగా చేయవలసిన అవసరమును గమనించియే యున్నారు. ౧౯౩౦ ప్రారంభములో రోడ్డు రైల్వేలు వేయు విధానములను అనుకూలముచేయు పద్ధతులను విమర్శించుటకు ఒక సభ సమావేశపరుప బడెను. ప్రతిసంవత్సరము జనులందరు ఉపయోగించు మోటారుసర్వీసు నడపించుటకు గుత్తకిచ్చి ప్రభుత్వమువారు నియమిత కాలముక్రింద అపర్వీసులను ఉంచుచుండిరి. ఇంతవరకు రోడ్డు రైళ్లపోటీ పెద్దసమస్య కాకపోయినను, ౧౯౩౦లో సంస్థానము రైల్వేలను సంపాదించినప్పుడు రైల్వే పరిపాలకులే రోడ్డుసర్వీసుకూడ నిర్వహింపవలెనని తీర్మానింపబడెను [illegible] బస్సులతో ప్రారంభము చేయబడెను, మొదటి ఆరునెలలలో వచ్చిన ఆదాయము చాలా అనుకూలముగా నున్నందున సర్వీసును ఎక్కువచేయవలెనని తీర్మానింపబడెను క్రొత్తబస్సులకు ఆర్డరీయబడినది క్రొత్తవాటికి ఏర్పాట్లు త్వరగాచేయుటకుగల వీలునుబట్టి మరికొన్ని క్రొత్తబస్సులను గొనుటకు తీర్మానింపబడినది

మ ఘ వ నిజాంప్రభుత్వమువారు ఆకాశయానమునుగూర్చి కూడ ఆలోచించుచున్నారు సైనికశాఖా కార్యకర్మ కార్యకర్మగాగల వైమానిక సంఘమొకటి ఏర్పడినది రైలు ప్రయాణమును ఆకాశమానమును పరస్పరానుకూలము చేయుట అవసరమని గుర్తించి మ ఘ వ నిజాం ప్రభుత్వమువారు వైమానిక సంఘములో రైల్వేవారికి ప్రబల ప్రాతినిధ్య మిచ్చినారు రైల్వే ఆర్థికమంత్రియు హైదరాబాదులో నుండు రైల్వేఏజంటున్ను రైల్వేతరఫునసభ్యులు. ఇప్పుడీబోర్డు, మద్రాసు—బొంబాయి ఆకాశమార్గమున హైదరాబాదుగుండా విమానములను నడిపించుటకు కార్యభారముల జరుపుచున్నది. మరియు సంస్థానమందే విమానముల నుపయోగించు అవకాశములను కూడ విచారించుచున్నది. హైదరాబాదులో వైమానికకళ్ళు నొకదానిని స్థాపించుటకు యత్నములు చేయబడుచున్నవి.

గోలకొండ గ్రంథాలయము

గ్రంథసమాలోచనము

The Digambara Saints of India
(ఆర్యభూమి దిగంబరాచార్యులు) కర్త—హారలాల్ చంద్రగోపాల్ ఎం. ఏ. బి. ఎల్ ప్రకాశకులు, శ్రీదిగంబరజైన మునిరక్షాసంఘము. వెలతెలియదు స్థలము తెలియదు.

ఈగ్రంథము ఇంగ్లీషులో నున్నది ఇటీవల హైదరాబాదు నగరమునకు వచ్చిన దిగంబర స్వాములవారు ఏమను చేసి చూచుటకొఱకు వచ్చినపుడే గదుపుచున్నారు వారు వాకి గ్రంథమును నితర గ్రంథములతో బాటిచ్చి విన్నవించుకొనిరి. ఈగ్రంథము బహుళ జైనపంథమును పఠించిన పండితుల కుచితముగా నియమమును కొప్పునకే కాని తెలుపలేదు. గ్రంథము వారకుస్తలము లేదు. ఇది ౨౨౦ పుటలుగల ముద్రిత గ్రంథము. ఇందు జైనమతమునందలి సన్యాసులు నగ్నులుగా నుండుటకు సిద్ధాంతీకరించ బడినది. ఈనగ్నతా సముద్యాచారము ఏనాటిదో నిరూపించిన సమగ్ర పాశ్చాత్యుల నగ్నులను అనాగరికులనుగా నెంచుచుందురు. ఆఫ్రికా నీగ్రోలను (హబ్షీలు) ఆస్ట్రేలియా యాదిమవాసులను నిది చెల్లినదనుకొనుటకు లేకపోయెను. ప్రకృతి కాధారకత్వము మొదలగునవి పట్టణముల గతించినను నగ్నాసుర్యతా స్వాతంత్ర్యము నారు ఆస్ట్రేలియావాసులు పాశ్చాత్య నాగరీకులు ఇత్యాది వస్తువులను గూడా వేసుకొనిరి. మనదేశములో గతరు అయిన సంవత్సరమే యేమో అవును కట్టి ఆస్ట్రేలియా యాదిమమనుష్యుల పేరును నుంచిన పోయెను.

మన హిందూస్థానములో సహితము చెంచులు, గోండులు కోయలు మున్నగు సర్వతా నిరాశ్రయులు నగ్నులుగా నున్నారు. వారిని సభ్యులను ద్రౌపదీ స్వయంవరము నగ్నులుగా ఉన్నారు. నాగులు అబుజాన్ మనదేశమున హిందువులకు పరిసర ప్రదేశములలో అనాదినుండియు నుండిరి. నాగులను పదము పరిశీలించిన వర్ణములు కలవు. ఏనుగు నాగము అనువర్ణములో సాము అనువర్ణము లో తిర్యక్ ప్రాణులను గ్రహించి వాదుసగము మనుష్యుడు నగ్నులని చెప్పుదురు. వారి పదమునే (వితండ వాదము) అజ్ఞుడు పెట్టినవి కొన్ని కాలముగా నిర్వచించిన నగ్నులే వారు. అరిగాని మనవారికి పాముల వలెనే యాదవముల క్రమముగా నాగులకు సంబంధము సిద్ధమాయెను. నగ్నులుగా నుండిన ఈనగ్నపదమే ప్రాకృతమునందు నాగ అను పదముగా మారినది. అకథ్యముగాను దీనిని గూర్చి సమయము చేయుచు చిన్నగ్రంథమే వ్రాయవలసి యున్నది.

ప్రకృతము చెప్పబోవు విషయము ప్రపంచములో నగ్నత నాగరకులు సహించరు. ఊరులలో నగ్నులైన ఏవులు ౫ ఏండ్లకుమించిన స్త్రీపురుషులు వ్రేలుపెట్టి చూపుదురు. వరుసకువచ్చినవారైన ఎంత చెప్పవలయును? హైదరాబాదున జైనదిగంబర స్వాములు (మైయుంబాహ్యులు) దయచేసినప్పుడు వీధులలో జనులు స్వాములవారి చుట్టును భీకరముగా మూగి సంఘములలో నుండి కొన్ని సిక్కు స్వాములవారి రూపరేఖలను చూచిరి. శ్వేతాంబరము గా మన అన్యమతస్థులు జైన దర్శన ద్వారా సుహృద్ద్వర్గములో ప్రవేశించిరి.

ఇట్టిదిగంబరత్వము ఎంతవరకు మంచిదో ఎంతవరకు ప్రామాణ్యమో యోజించతగును. జైనులు హిందూశాఖలవారే. హింసాహింసల విషయమై వారికి విరుద్ధముగా అభ్యాసముచేసి మనము పూజలు చేసి విరుద్ధము అందుకు హిందువులతో సంహరింపబడిరి. మనము కొంతకాలము అప్పటినుండియు విశాఖలు జైనులు విగ్రహారాధన చేసిరి. సంస్కృత భాషాసేవచేసిరి. విశ్వాసములందేమి (కర్మపునర్జన్మాది సిద్ధాంతములు) నానుడినిననుసరించిన సమానము గానున్నాము. హిందూశాఖలో దేవ శైవవైష్ణవములకే చండాలపు యుద్ధము (ఒకరినొకరు చండాలపదముతో సంభావించుకొనుట) జరుగుచుండగా హిందువులు జైనులను దూషించుట వింతకాదు. శంకరుల కాలమునుండి బసవేశ్వరుని కాలమువరకు సుమారు ౬౦౦ వత్సరముల పర్యంతము జైనులహింసయును దేశములో విశేషముగా జరిగినది. అకాలమునాటిజైన మతమును జైనులనిందలు తిండ్లోప తండములుగా గానవచ్చుచున్నవి. ఉదాహరణార్థము ప్రబోధ చంద్రోదయ నాటకమును జూడుడు.

కాపాలికుడు జైనునితో నిట్లనుచున్నాడు—"అరే పాపఖండాపసద, ముండితముండ, చూడాలకేశ, కేశలుంఛక .... " క్షపణకుడు (జైన దిగంబరుడు) కాపాలికపరిరంభ జనితానంగ వికారమును పొందుటయు దిగ్వ్యాప్తముగ ప్రస్ఫుటమైయున్న కర్కశ ముక్తాకంఠమునను విన వెమలిపించ మును ముకటయోగియునకు తెచ్చినయాంగములు పాటకత్వము టునిరూపించినాడు.

అహో ఆర్హతా! అహో ఆర్హతా, కాపాలిన్యాః స్పర్శసుఖం. అంగం దేహిదేహా పునరప్యాంకపాలిం అరే మహాక్షపణకారం విశోక ఉపస్థితః తద్వ్యక్తిః అన్యహా కథం శ్రమణం భవతు చింత్యః, గూఢనామనువాదం"

హింసత్వలేని జైనులమనసహ్యంచుకొనినను అది క్షమణకుడే మోక్షం కార్యతముకాదు. నగ్నత్వ సిద్ధాంతమును హిందువులుగూడ దానిని పాటించియుండిరి. విశేషముగనే విన గ్రంథకర్తగారు బాగుగా నిరూపించి యుండినారు. ఈనిర్వచనమునకు దిగంబరుడు ప్రాచీనమని పలువిధములు శివలింగపూజ (స్త్రీపురుష చిహ్నపూజ) ఉండెను. నైసర్గిక ధర్మములకొఱకు స్త్రీపురుషులు దిగంబరులుగా దిరిగిరి. మార్కెల్, మార్క్స్, మరికొందరు దిగంబరులైరి. అద్వితీయము అనుశాఖామహాసూక్తీయమని ఒకకాలమున స్త్రీపురుషులు నగ్నముగా ఏకరూపములై ప్రవర్తించుచు యుండిరి. అనేక మునులు మర్త్యులు దిగంబరులుగా నుండిరి.

హిందూ సన్యాసులు దిగంబరులుగా నుండెడివారని కానవచ్చును.

"శీర్ణ కౌపీన వాసా స్యాన్నగ్నో వాభ్యాసతత్పరః" అని శాస్త్ర ప్రకారము సన్యాసులక్షణము బోధించుచున్నది. పరమహంసోపనిషత్తులో సన్యాసి "జాతరూపధరుడుగా" అనగా పుట్టినప్పటి నగ్నరూపధరునిగా సంచరింపవలెనని యున్నది. జైనగ్రంథములలో జైన సన్యాసి నగ్నుడుగా సంచరింపవలెనని అనేకశాస్త్రములు వ్రాయబడియున్నవి. నిన్న మొన్నటివరకు రామకృష్ణ పరమహంసస్వాములవారు నగ్నులై తిరుగుచుండెడివారు. వేదంత నగ్నులుగా తిరిగెడు ఇట్టి హిందువులను జైనులనుగను నగ్నులుగా గౌరవించుటకే చెల్లినదై యున్నది. స్త్రీసమాజము జైనులయందునగ్నులుగా నుండుటను నిషేధింపబడినది.

ఇట్టి సిద్ధాంతము భారతదేశమున సుమారు ౩౦౦౦ ఏండ్లనుండి చెల్లినదై యున్నది. ఇప్పటిదే సిద్ధాంతము ఇంగ్లాండు జర్మని రష్యా మున్నగుదేశములలో నగ్న సంఘములు (Naked Societies) ఏర్పడి అందు స్త్రీపురుషులు నగ్నులై సదా జీవనము గడుపుచున్నారు. ఇటీవలనే బర్లిను నగరమందు వేలకొలది స్త్రీపురుషులు నగ్నులై గొప్ప నాటకభవనమందు నాట్యమాడిరి. వారిలో పలువురు జైనవారు దిగంబరులై నిజముగా నాట్యమాడి మునులనుకొని పాశ్చాత్యులు చేసినపని చిన్న ప్రశ్నకు సంబంధించినదగును. ఇతరులు చేసిన ఏపరీతము కాదా?

మొత్తముమీద యీగ్రంథము నగ్నతను ప్రమాణముగా సిద్ధాంతము చేయుచున్నది. ఇదివరకు చెప్పకపోయిన యీ గ్రంథకర్తగారి వాదము మంచి పాండిత్యముతో నుండెను. గ్రంథమునేక చారిత్రకాంశములను నానాదేశాచారములను సందర్భానుసారముగా నుదాహరించియున్నది. పండితులు దీనిని జైనమతప్రముఖులు తప్పక చదువవలసియున్నది.

సు ప్ర

—

విత్తనములు

వర్ష చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటయుపేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
మాజీహార్టికల్చరల్ సర్వేలెన్సర్ గవర్నమెంటు,
దిహా ముర్సిహార్టికల్చరల్ యిన్‌స్టిట్యూట్,
౧౬౭, రెసిడెన్సీరోడు హైదరాబాదు

గ్రంథ పరామర్శము

Nudity of Jain saints [illegible] ప్రకటింపబడిన [illegible] విషయము.

౧. [illegible] ... మహిళ ... ద్ద్రిగంబరుడు.

౨. [illegible] ... గ్రంథములో ... ప్రశంసించినాడు ... నగ్నముగ ... ఉన్నాడు."

౩. జాబాలోపనిషత్తు, సన్యాసోపనిషత్తు, [illegible] ... ఉపనిషత్తు మున్నగు గ్రంథములు నగ్నతను కూడ ప్రశంసించినవి.

౪. [illegible] ... కాలములో ... [illegible] ... అను ముసల్మాను ఫకీరు నగ్నముగ ... [illegible] ... యతివి శిష్యుడు.

౫. అరబ్ ప్రిస్ అను ... [illegible] ... నగ్నముగ తిరిగెను.

౬. [illegible] ... వైదులు. వారిలో కొందరు నగ్నులై తిరిగిరి.

౭. గోమటేశ్వర కైన నగ్న విగ్రహమునకు [illegible] ... కొన్ని గ్రామములు ఇనాము ఇచ్చెను.

౮. [illegible] ... జిల్లా ... నుండెను ... [illegible] ... ఫకీరు ... అను పేరిట నగ్నులుగా ఉండిరి. మౌలానా ... నగ్నతను ... [illegible]

ఈ గ్రంథమును జదివిన నిరీక్షకు వసేక విశేషములు బోధపడును. గ్రంథము చాల పరిశోధనతో పరిశ్రమతో వ్రాయబడినది. చిన్నదైనను విషయములు గంభీరములు.

సం॥ ప్ర

స్థానిక వార్తలు

స్టాంపు అక్కరలేని దరఖాస్తులు

(౧) విదేశములలో చదువబోవు విద్యార్థుల దరఖాస్తులున్ను, (౨) మెక్కామదు ఇతర పుణ్య తీర్థయాత్రలకును పోవువారి దరఖాస్తులకును స్టాంపు ఖర్చు అవసరము లేదని ఈమధ్య బాబెహుకుమత్ వారు తీర్మానించినారు

ప్రభువుగారికి మనుమడు, పుర పాలక సంఘ సంతోషము

అక్టోబరు ౧౨ వారు హైదరాబాదు పురపాలక సంఘమువారు తమ కార్యాలయములో సభ జేసిరి మ ఖు వ ప్రభువుగారికి మనుమడు కల్గినందుకు సంతోషమును దెల్పు తీర్మానము ఫ్లో శ్ దాదిని అబుల్ హాసేన్ సయ్యదలీగారు ప్రతిపాదించిరి అది ఏక గీవముగా బాహోదించబడెను సభలో జరిగిన కార్యక్రమము ను ప్రభువుగారికి తెలియచేయుటకు కార్యదర్శిగారిక అధికార మీయబడెను

ఆర్థికశాఖవారి నెం ౮ ను. ప్రకటన

౧౩౩౫ ఫ సాలి కొగిన్ని రెగ్యులేషన్ నెం II యొక్క ౧౫ వ సెక్షను యిచ్చిన అధికారముతో మ ఖు. వ. నిజాం ప్రభుత్వము వారు ౧౩౩౬ ఫ స్ఫహానదు అవాటి నెం ౬ దు ప్రకటనయొక్క ౬ వ క్లాజులో క్రిందిమాటలను చెర్చుటను ఆజ్ఞను అనుగ్రహించినారు —

౬ ,, మే నేజర్, హైద్రాబాదు సహకార రాష్ట్రబ్యాంకు లిమిటెడు ”

అర్థికశాఖవారి నెం. ౯ దు. ప్రకటన

హైద్రాబాదు దివాణి చట్టము నెం III దు. ౧౩౨౧ ఫసలియొక్క సెక్షను ౨౧ క్లాజు ౬ యిచ్చిన అధికారముతో మ ఖు వ నిజాం ప్రభుత్వమువారు తేది ౧౫ ఫసలి ౧౩౩౩ ఫ సాలి నెం ౧౨ దు ప్రకటనయొక్క మొదటిక్లాజునకు క్రింది మాటలను చెర్చుటకు ఆజ్ఞ నను గ్రహించినారు —

౧౯. ,, మేనేజరు హైద్రాబాదు సహకార రాష్ట్రి బ్యాంకు లిమిటెడు ”

ఉస్మానియా ఆజీజ బ్యాంకు లిమిటెడు

ముఖ్యముగా బ్యాంకింగువ్యాపారమును అప్పుమప్పు వ్యాపారమును చేయుఉద్దేశ్యముతో ఉస్మానియా ఆజీజు బ్యాంకు లిమిటెడు అను పేరుతో ఆ కంపెని ౧౯౨౬ సెప్టెంబరు ౬ వ తేదీ నాటి హైద్రాబాదు కంపెనీలచట్టము ననుసరించి రిజష్టరు చేయబడినదనియు దానికి రిజిష్టరు చేసిన మూలధనము ౧౦౦౦౦౦ లనియు దాని ప్రధాన కార్యాలయమును రాయచూరులో గలదనియు వార్తాలయమువారు తెల్పుచున్నారు

ఉద్యోగ విషయములు

కెప్టన్ మెల్విల్ ఏ యస్ జేమ్సుగారు అక్టిటెంట్ క్వార్ట్రమాస్టర్ జనరలు గా నియమింపబడి అక్టోబరు ౭ వ తేదిని ఒప్పుకొనిరి

హికారాబాదు జిల్లాలోని నవాబ్ సుల్తాన్ ముల్క్ బహాదర్ గారి పాయిగాలో అవ్వల్ తాలూక్దారు గా మహమ్మదుక్ష్మీనుగారికి మెక్కా యాత్రకై రాబోవు దినెంబరు నెల తేది నుండి ఆరునెలల పూర్తి జీతము పై ప్రత్యేక సెలవు మంజూరు చేయబడినది. నర్సం తాలూక్దారు అష్టల్ సతారు గారు వారి స్థానమున పనిచేసెదరు

వరంగల్లుజిల్లా తాలూక్దారుగనవాబ్ మాలికయార్జంగ్ బహాదర్ గారు చిర యెండ్లు ఉద్యోగము నిర్వహించియుండిరి గాన వారికి అక్టోబరు ౬ నుండి ప్రత్యేకముగ రూ౧౦౦ల పెన్షను ఒసగబడినది కొట్టి వారికి పుడు రూ ౧౨౦౦ లు జీతము.

వాణిజ్య పారిశ్రామిక శాఖయొక్క నాజాదారగారు జనాబు, ఆమెరికా యిస్తగ్రంధులను పోయి అచ్చట పారిశ్రామికాభివృద్ధి కవలంబించుమార్గములను సమక్షములో తెలిసికొనుటకుగాను వారికి ఒక నెల సెలవు మంజూరు చేయబడినది

భూముర్వరాయ శాఖలో నారాయణరావుగారి ఉద్యోగకాలము మరి ౨ నెలలు పొడిగింపబడినది

ఉత్తరాది భూమాద్వరాయ శాఖోద్యోగులు బందోబస్తు పనిలో ఉత్తీర్ణులైనందున క్రింది స్థానములలో నియమింపబడిరి -

ము స్తఫాలిఖాన్ మద్దంతాలుక్దార్, గుల్బర్గాను వాలిమాశీరా మారా తాలూక్దార్, జౌ గాబాదును మహమ్మద్ జాఫర్, తహసీల్దార్ నాందెడు ప్రాంతానికి, నిజామషీర్, తహసిల్దార్ వరంగలు జిల్లాకు, రషీదుద్దీన్ తహసిల్దార్ వరంగల్లు జిల్లాకు, రషీదుద్దీన్, తహసిల్దార్, గుల్బర్గా ప్రాంతానికి, మహమ్మద్ ఉబర్ ఖాన్ పాలెందనుండి ఔరంగాబాదు ప్రాంతానికి సయ్యద్ నిరాజుద్దీన్ మెదకు ప్రాంతానికి, మహాదేవయ్యా ప్రాంతపు తహసిల్దారు యస్ యస్ అలి క్వామగారు ఉస్మానాబాదు తాలూకాను,

బందోబస్తు శాఖయందు తరిఫీదు పూర్తియైన యీక్రింది తహసీల్దార్లను క్రిందివిధముగా నియమించినారు —

వ్రగిసెల మాధవరావుగారు రాయచూరుకు, బి జానకి రామారావుగారు నాందేడుకు సయ్యద్ ఆవ్వాస్ అష్రఫ్ సయ్యదె గారు నిజామాబాదుకు సయ్యద్ అబ్దుల్ జావదుగారు నాందేడుకు వనాపుల్లాగారు నిజామాబాదుకు

వ్యవసాయశాఖా డైరెక్టరు అబ్దుల్ మొద్దీను హైదరుగారి యొక్కయు ఆదేశాఖ డిప్యూటీ డైరెక్టరు అగు వాల్టరుగారియొక్కయు ఉద్యోగకాలము రెండేండ్లు పెంచబడినది

సర్కారువారు ఔరంగాబాదు సూబేదారుగా నుండి చాలించుకొన్న నవాబ్ రజ నవాబ్జంగు బహాదర్ గారికి పింఛను ఒకేట నుండి నెలకు ౭౫౦ల వంతున ఆలవెన్సు మంజూరి చేసినారు

శవ గంభిరము

మాటూరు జలరామదాసుగారు పరమపదించినదానికి మేమెంతో చింతించుచున్నాము వారిచావునకు దాదాపు ౨౦౦ వేల జనులు విచ్చేసిరి. వారు స్థాపించిన భజనమండలిలలో దాదాపు ౫౦ భజనమండలిలవారు విచ్చేసి సంగీత వాయిద్యములచే వారిని స్మశానమునకుతీసుకొనిపోయిరి తదనంతరము శ్రీ కేశవ బ్యారిష్టరుగారు కారు పైజన విచ్చేసి అస్మశానసమీపమున ఆయనచరిత్రకొంచము ఉపన్యసించిరి వీరికి పరమేశ్వరుడు స్వర్గప్రాప్తి నొసంగుగాక రామానుజాచారి

గత గురువారము దీపావళి కావున పత్రిక వెలువడలేదు.

వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ కార్తీక శు॥ ౪
సోమవారము

మ. ఘ. వ. ప్రభువుగారి
జన్మదినోత్సవము

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ౫౦ వ జన్మదినోత్సవము మొన్న శనివారమునాడు నగరమందు మహావైభవముతో జరుపబడినది. రాష్ట్రములోని జిల్లాలయందును గ్రామాదులయందును గూడ నీయుత్సవము సర్వజనులకును గొప్ప ఉత్సాహమయముగ నుండగలదు. ఈ సంవత్సరము నిజాంప్రభువుగారి జన్మదినములో పూర్వసంవత్సరములో కంటె విశేషముగలదు. ఈనాడు అది నిరుటికంటె రెండింతల సంతోషముతో గూడినదై యున్నది. ఎట్లన ఇటు ప్రజలకును అటు ప్రభువుగారికిని ముద మొనగూర్చిన విషయములు జరిగిన కొద్ది కాలమునకే ఈ జన్మదినము సంప్రాప్తమైనది.

విచారించి చూచిన యెడల ప్రజలందరు సంతుష్టులైయున్న రాజ్యమందే ప్రభువునకును యథార్థమైన సంతోషము ఉండగలదు. ప్రజలలో అశాంతియుండి ప్రభువు బాహ్యసుఖము నాపాదించు విషయముల నెన్నిటిని అనుభవించుచున్నను మనస్సునందు సుఖము ఉండజాలదు. మన ప్రియులైన ప్రభువుగారు కాలవైపరీత్యమున ఈరాష్ట్రమున అంకురమెత్తనున్న అశాంతిబీజములను ప్రారంభమందే పెకలించినారు. ఇందు మొదటిది ముల్కీలనిరుద్యోగ సందర్భమునకు జెందినది. అర్హులైన 'నిజాం రాష్ట్రీయ' విద్యావంతులకు సర్కారు అధికారములనిచ్చి తమ్ములమున నైర్మల్కీలను విశేషముగా ఆహ్వానించుటచేత రాష్ట్రమందు జనింపగల అశాంతిని నిరోధింపజేయుటకును, రాష్ట్రమందు విద్యావ్యాప్తికి ప్రోత్సాహమిచ్చుటకును మ. ఘ. వ. ప్రభువుగారు ముల్కీలకే ఉద్యోగముల నీయవలసినదని ఫర్మానుద్వారా శాసించియున్నారు. ఈ ఫర్మాను ముల్కీయుద్యమము [illegible] ముందూహించియో పుట్టినది. ఆయుద్యమమిప్పుడు క్రొత్తదశలో నున్నది. ప్రభువుగారికి ముల్కీలు కృతజ్ఞత నర్పించుచున్నారు. చేయు సంతోష [illegible] జరుగుచు [illegible] యున్నవి.

[illegible]

కులకు సైతము సంతోషము గలిగించిన వెన్వెంటనే ఈసారి ప్రభువగార్వి జన్మదినోత్సవము వచ్చినది. ఆర్థికదుస్థితివలన పంటలధరలు తగ్గినందున హెచ్చుధరలుండినపుడు విధించిన భూమిపన్నుల బరువుభరింపలేక పల్లెలయందలి రైతులు హాహాకారమొనర్చు సమయమున గతవత్సరము (౧౩౪౨ ఫ.)లో బరాయిందా యుంచబడిన నాల్గవభాగము, ఆబీకిస్తుతో బాటు జరుగుచున్న ఫసలీ యొక్క ఆబీకిస్తు నాల్గవభాగము ఖరీఫుకిస్తు ఎనిమిదవభాగమును మాఫీచేయుటకుగాను ప్రభువరేణ్యుడు దయచేసినయాజ్ఞ చాతకములకు మేఘమువలెనున్నది. ఈగొప్ప సహాయముచేమాత్రమే గాక అవసరమునుబట్టి పూర్వముకంటె ఎక్కువ తకావీలనిచ్చు ఏర్పాట్లుచేసియు మంచిధరలకు వేచియుండి ఆసమయమున రైతులు ధాన్యమును అమ్ముకొనగలుటకై కిస్తుల చెల్లించుకాలములందు తగుమార్పుల గావించియు రాష్ట్రాంతరమునుండి వచ్చుధాన్యములపై దిగుమతి సుంకముల విధించి రక్షణ నొసంగియు వ్యవసాయదారులకు ఆప్యాయత కల్గింపబడినది. ఇనంతేయు జరిగిఎంతో కాలముకాలేదు.

ఇక మతవిషయకమగు ఫర్మానునుగూర్చి ప్రశంసింప వలసియున్నది. మానవుని జీవితమందు ఆర్థిక విషయములకు ఎంతబలమో మతవిషయములకును అంతబలము కలదు. ఆర్థికమగు అశాంతినుండి రాష్ట్రమును కాపాడుటకై ముల్కీవిషయమగు ఫర్మానున్ను, భూమికిస్తులమాఫీయున్ను ఉద్దేశింప బడినట్లును. మతవిషయకమగు ఫర్మాను మత సంబంధమగు అశాంతిని పోగొట్టుఉద్దేశ్యముతో చేయబడినది. ఇది మ. ఘ. వ. నిజాంగారి కులమతము మహమ్మదీయ మతమైనను వారు ఒకరాష్ట్రమునకు ప్రభువగుటవలన వారిదృష్టికి సర్వమతములును సమానములని చాటుచున్నది. రాష్ట్రమందు శాంతికి భంగము కలుగకుండునట్లు మతమువారు ఆమత సంబంధములైన కర్మలను జరుపుకొనుటకు ఎవరును అభ్యంతరము గల్గింపజాలరు. శాంతికిని నీతికిని, విరుద్ధమగు మతకర్మలనుగాని ఇతర కర్మలనుగాని, ముఖ్యముగా బహిరంగముగా జరుపనిచ్చుటకు ఏనాగరిక ప్రభుత్వముగాని అనుమతింపజాలదు. కాబట్టి ప్రస్తుత ఫర్మాను మత విషయమున సంపూర్ణ స్వాతంత్ర్యమును యొసగినదని చెప్పవచ్చును. క్రింది అధికారులు పరిపాలనలో మాలోకములను [illegible] పాటింపవచ్చును. అయితే బాధితులు ప్రభువుగారినుండి న్యాయము పొందుటకు ఆశలభించినదికదా ఇది తప్పక విశేషమే. ఈఫర్మాను కూడ కొలది రోజులక్రిందనే జారీచేయ బడినది.

ఇంతవరకు విమర్శించిన అంశములు అన్నియు ప్రజల యాందోళనావశ్యకతచేగాక ప్రభువుగారి దూరదృష్టివలన ప్రజలకు విశేషకష్టములేక లభించియుండుట గమనింపదగిన విషయము. ఇదియే ఆసఫ్‌జాహీవంశ పరిపాలనా విశేషము. అట్టిపరిపాలనలో ప్రజలు ప్రభువునందు భక్తి విశ్వాసములను నెట్లు వదలదలరు? వారి భక్తివిశ్వాసము లెట్లు విఫలము కాగలవు? [illegible] రాజ ప్రజలకు [illegible] మొకటి యుదాహరణము. అ[illegible]

[illegible]

స్మదినోత్సవమునందు ప్రజలు నిరుటికంటె ఎక్కువసంతోషమును చూపియుండగల్గుట ఏమాత్రమును ఆశ్చర్యకరమైన విషయముగాదు.

మరియు ఈ ఆజూరు ౩ వ తేదినాడు ఆజంజా బహదరు రాజకుమారుడు క్షేమముగా నగరము చేరుటచేతను, మొఅజంజా బహదరు రాజకుమారునికి ఆరోగ్యము క్రమముగా వృద్ధిజెందుచుండుటవలన వారు నవంబరు మొదట రాగలరని తెలియుటచేతను, అంతేగాక ౧ ఆజూరు ౧౩౪౩ నాడు ఆజంజా బహదరుగారికి మగశిశువుగల్గి యువరాణిగారును శిశువున్ను క్షేమముగా యున్నట్లు తెలియుటచేతను మ. ఘ. వ. ప్రభువుగారు సకుటుంబముగా ఆనందవశులైయున్న సమయమున సంప్రాప్తమైనది వారి ౫౦ వ జన్మదినము.

తమ ప్రజలకు సంతృప్తి కల్గించితిమను తృప్తికి పుత్రక్షేమవార్తయు పౌత్రజన్మవార్తయు తోడై ప్రభువుగారి ఆనందము నధికము జేసియున్న సమయమున శుభ పరంపరగా వచ్చిన ఈ జన్మదినోత్సవము సందర్భమున మేము ప్రభువుగారి చిరాయురారోగ్యములను గోరుచు వారి పరిపాలనయందును వారి వంశ పరిపాలనయందును ఇతోధికానందమును వారును వారి ప్రజలను అనుభవించుచుండ ఈ రాష్ట్రమంతయు సుఖంపుమండగలదని ఆశించుచున్నాము.

౧౩౪౩
ఆబీ, ఖరీఫు కిస్తులలో ౪వ భాగపాళ్లు మాఫీ

మ. ఘ. వ. ప్రభువుగారి ఆజ్ఞ

ప్రభుత్వ వార్తాలయమువారు ఇట్లు తెల్పుచున్నారు —

"ఆర్థికదుస్థితి పోయిన మూడేండ్లనుండి బాధించుచున్నది. ఈదుస్థితి త్వరలో పోయి మంచికాలము వచ్చుసూచనలు ఇప్పటిలోలేవు. కాబట్టి మహాఘనతవహించిన నిజాం ప్రభువుగారు గత వత్సరము (౧౩౪౨ ఫ) లో బరాయిందా యుంచియుండిన నాల్గవవంతు ఆబీకిస్తునేగాక జరుగుచున్న ఫసలీయొక్క ఆబికిస్తులో నాల్గవవంతును ఖరీఫుకిస్తులో ౮ వ వంతును గూడ మాఫీ చేయుటకు ఆజ్ఞ దయచేసినారు. వ్యవసాయదారులు ఇప్పుడు అనుభవించు కష్టములను దాటుకొనుటకు వారికి అవకాశమిచ్చు ఉద్దేశ్యముతో ఈయుత్తరువొసంగబడినది."

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రెల్వే
ప్రకటన

ఉద్గిరు (నిజాం) స్టేషను సామానులయొక్కయు పార్సిళ్ల యొక్కయు ఎగుమతి దిగుమతులకుగాను ఉదయము ౭ గం. మొదలుకొని రాత్రి ౯ గం. ల వరకు మాత్రమే తెరువబడి యుండును. ఇది వెంటనే అమలు జరుపబడును.

ఆజ్ఞచేత)

[illegible] } [illegible] చేజను [illegible] [illegible]

శ్రీ నిజాముగారి సాల్గిరా జులూసు

ఖమ్మంమెట్టు సభామంటపమున జరుపబడిన ప్రార్థన

సీ. ప్రాపంచికమునందు భరతఖండంబున
దక్కనుభూమికి తిలకమనంగ
రవిబింబసమముగా రంజిల్లు సౌభాగ్య
రాష్ట్రంబు యవనసామ్రాజ్యమనగ
మొగలాయివైభవమునకు నాధిపత్యంబు
నైజాము ప్రభువుల నగరమనగ
హైదరాబాదు సన్మానగౌరవమున
బాదుషాలకు తల్లి పట్నమనగ
గీ. చేరువడసిన దక్కను వీరభూమి
పాలనమునల్ప ఉస్మాను పాలకుండు
దేశప్రభువులలో మేటి దేవసముడు
జననమొందిన సాల్గిరా దినము నేడు
సీ. కన్నబిడ్డలరీతి కనికరించుచు జూచి
పాలించుచున్నాడు ప్రభువరుండు
ధర్మరతుండౌ నీతి దక్కనువాసుల
దండించి దయజూపు తగువిధంబు
మనవెల్లరనుగూడ మతభేదములుమాన్పి
యేకఛత్రముక్రింద నిలపియుంచి
పావనంబున ప్రజావైభవప్రీతుల
ననిశంబు జింతించు నాత్మయందు
గీ. కష్టసుఖముల గనిపెట్టి కఱవుకాల
మందు సిస్తుల దగ్గించి యాదరించి
రైతుబిడ్డల రక్షించు రాజమౌళి
మీరు ఉస్మానలీఖాను గారి నేతు
సీ. కంపెనీవశమున్న ఘనమైన రైలువే
తన యధీనత జేర్చి దక్షుడయ్యె
అప్పుడా నాంగ్లేయు లధికారమందున్న
రెసిడెంసి బాజారు వాసెనంచి
తన ప్రక్కయింటిని ధరిగొన్న ఘనుడల్లు
సుల్తాను బాజారు సూచనమున
బీరారు దేశంబు ప్రేరేన రాష్ట్రంబు
తనరాజ్యమున గల్పు తగవుజూపె
గీ. మున్నుబోయిన స్వత్వంబు మొదటినుండి
యాంగ్ల ప్రభువుల వశమైన యందరాని
ఫలముకాశించి ఒడముగ ప్రభువరుండు
విజయసాదృశధన్యత విస్తరించె
సీ. తలపెట్టుచున్నాము ధరణి ప్రశస్తమౌ
తుంగభద్రానదీ తోయములను
తనభూమిపై జార్చి తత్ప్రియక్షేత్రంబున
విద్యుత్ప్రవాహిని వెలయజేయ
కేవల మొకవంక కృష్ణానదికి గొప్ప
యానకట్టను గట్టి యచటి నీరు
గాఢాంధకార కాననంబులగూడ
వరిపంట యుక్తమై పన్నె జెంద
గీ. కఱవు ద్వాదశ జ్ఞానముయిత కలిగనేని
జీవనము నబ్బ ప్రజలిందు స్వేచ్ఛ గలిగి
పైరుపంటల బండించి ఫలము బడయ
సిక్కు [illegible] తీర్చగా [illegible]

సీ. తనప్రియంబులమాట దలపెట్టడెప్పుడైన
ప్రజలపై యనురాగ భావమునను
రైతుబిడ్డలవృద్ధి రాష్ట్రమెల్లడపల్కి
కృషిజీవనము గొప్పకే గడంగి
పాటుగువారలకోటి పాటుపొందు సౌభాగ్య
గరిమచేకూర్చుచు కఱవులందు
సిస్తులతగ్గించి జీవనంబులదెల్పి
ముల్కీలయుద్యోగముదము దెల్ప
గీ. బ్రతుకుదెరువుగ వెదకెను ప్రభువరుండు
మీరు ఉస్మానలీఖానుగారి నెంచ
నల్పుడను నేను గ్రామాధికారినయ్యు
ధన్యతనుగంటి కవనసత్కీర్తి జెంద
సీ. కనులపండువ సేయు జనసమూహముగూడు
ప్రభునిజండా క్రింది ప్రజలనుకుట
జరపించుచున్నారు సాల్గిరా జులూసు
పాలకోద్యోగులు ప్రస్తుతమున
ఆబాలగోపాల మన్నిమతములవారు
ప్రభుభక్తి గనపింప ప్రస్తుతింప
ప్రభుస్తోత్రము నాంధ్రభాషయందున
గూర్చి గౌరవమందగా మనము దెల్పి
గీ. దైవసముడున ప్రభువున తండ్రియైన మీరు
ఉస్మానలీఖానుగారి సహజ
విజయసాదృశములనెంచ వేడుకలర
ధన్యతనుగంటినిచ్చటి ప్రభులదయను
సీ. అల్లదె యొకచోట నరజులసిబ్బంది
పోలీసుదళము పౌరులదిగో
విద్యార్థులును తమవినయంబు గనిపింప
మాస్టరుల్ మునసఫి మాలువారు
జాగీరుదారులు జలశాఖవారును
న్యాయవాదులు సన్మానఘనులు
అబ్కారివ్యవసాయ యంత్రశాఖలవారు
వైద్యశాస్త్రజ్ఞులు వణిజవరులు
గీ. సందరిచ్ఛోటగుమిగూడి ముందు నిలిచి
తమసలాములదెల్పియు తలలువంచి
ప్రభువు వర్ధంతిదినమున ప్రస్తుతించ
స్తుతులనొనరించుచున్నారు హితవుగోరి
గీ. సంతసంబైననిచ్చట సభ్యతీతి
ఖమ్మమందిన సాల్గిరా గౌరవంబు
ప్రభువు మన్నించి దయజూప ప్రస్తుతమున
సర్వజనులారా వందనశతమువినుడు
గీ. కోర్కెలందున ధన్యుడై కొదువలేని
కీర్తి వైభవవిజయముల్ కేవలముగ
నైపమీరగ ప్రార్థింతు ధరణిపైన
ప్రభువు నైజాము వేయేండ్లు ప్రబలుగాక
"మీరు ఉస్మానలిబాదుషాక నై"

ఇట్లు
[illegible] రావు

మఘవ నిజాం ప్రభువుగారి జన్మదినోత్సవము

౧౯౩౩ అక్టోబరు ౨౧వ తేదికి సరియగు ౧౩౫౨ షాబాను ౧౫ మఘవ నిజాం ప్రభువుగారియొక్క ౪౮వ జన్మదినోత్సవము జరిగెను ఆసందర్భమున ఆనాడు ఉదయము ౯గంటలకు పురాణపుల్ వద్ద హైదరాబాద నగర (సుల్తాను బజారు గోషామహల్ కవిసి) పోలీసులు అత్యద్భుతమైన కవాతు ప్రదర్శించిరి మైదానము ఆనేక విధముల అలంకరింపబడియుండెను బాదెపాలు నవరసయొక్క అధ్యక్షపదవ్యలకు మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహద్దర్‌గారు మఘవ నిజాం ప్రభువుగారి తరపున సెల్యూటు గైకొనిరి నవాబ్ నాజర్ యార్‌జంగ్ బహద్దర్ నవాబ్ అఖ్తర్ యార్‌జంగ్ బహద్దర్ నవాబ్ ఆగా యార్‌జంగ్ బహద్దర్ జస్టిస్ రాయ్ విశ్వేశ్వర్‌నాథ్ రాజా బహద్దర్ పండిత్ గిరిరావు మొదలగు ఆఫీసర్లు ఆకాలమున వచ్చియుండిరి ౧౦ గంటలకు ముందుగానే సెల్యూటు చేయబడెను పోలీసులయొక్క దళములు మూడు కంటింజెంట్లుగా విభజింపబడెను ప్రధానస్థానము మీర్ చౌకు సుల్తాన్ షాహి, హుసేని ఆలం చార్‌మినార్ దళములు సాయుధపోలీసులదళము ఆర్టిలరీ మరియు అశ్వ నగరస్థానములవి కవాతులో ౧౦౫౦ మంది పాల్గొనిరి ముగిసినపిమ్మట ఉత్సవమును ఉత్సాహముతో జరిపించుటకు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దర్‌గారు మెచ్చుకొనిరి కెంపు కొత్వాలుసా॥ ఆవిర్ సుల్తాను గారు పోలీసులపక్షమున మహారాజా బహద్దర్ గారికి కృతజ్ఞత నర్పించిరి

౯—౩౦ లకు ఫతేమైదానమునందు కవాతులో ప్రభువుగారు కూడ చేరి యుండిరి

పల్లెటూరి ప్రజల నివేదనము

భారత యువజన సంఘము

౬ వ వార్షికోత్సవము

భారత యువజనసంఘము, కొరేపల్లి యొక్క కార్యదర్శిగారిట్లు తెల్పుచున్నారు:—

"భారత యువజనసంఘము, కొరేపల్లి యొక్క షష్ఠ వార్షికోత్సవము ౧౫-౧౦-౩౩ వ తేదీన శ్రీయుత పర్చాలే లక్ష్మణరావుగారి యధ్యక్షతను బహు సరసముగా జరుపబడెను. సుమారు రెండువందలగుండి జనము సభ నలంకరించియుండిరి. శింగరేణి వాస్తవ్యులగు పెక్కు ప్రముఖులు యుపవృద్యోగులు అభిమానముతో దయచేసిరి. సంఘమున కనుబంధముగు శ్రీరామానందపుల జాతీయగీతాల పఠనముతో కార్యక్రమము ప్రారంభింపబడియెను. కార్యదర్శి తెనవిరేదికను జదివినతరువాత అధ్యక్షుడు యువజనులలో అస్పృశ్యత నశించిపోయినదో సంఘసేవ చేయు దలచువారలెట్లు కఠినసాధనలచే తమశారీరక, మానసిక, ఆత్మశక్తుల వికసింప జేసుకొనవలయునో, యుత్సాహపూరిత వాక్యములచే ప్రబోధించిరి. పిమ్మట శ్రీయుత చిలుకూరి శ్రీరాములుగారిచే గ్రంథాలయోద్యమమును గురించియు, సంఘ సంస్కారావశ్యకతను గురించియు, విపులముగ, సయుక్తికముగ నుపన్యసించిరి. ఆపిమ్మట శ్రీయుత శేషురావుగారు అస్పృశ్యతా నివారణమునుగురించి పురుషసూక్తమునుండియు భగవద్గీతనుండియు ప్రమాణముల నుదహరించుచు శ్రోతలమనసు కరుగునట్లు హిందీలో నుపన్యసించిరి. శ్రీయుత జి. లోకనాథశర్మగారు గ్రంథాలయోద్యమమును గురించి స్ఫూర్తిమంతముగ నుపన్యసించిన తరువాత యిల్లెందు మిడిల్ స్కూలు హెడ్ మాస్టరుగు శ్రీయుత రామనాథ్ గారు ఈ స్కూలులోని హోర్స్ కల్ మిషిన్ హెడ్ మాస్టరుగు శ్రీయుత సామ్యుల్ గారాంధ్రమునను శ్రీయుత సత్యనారాయణరావు నాయుడుగారాంగ్లమునను హెడ్ ఉపన్యాసమును గురించి సభ్యులమనస్సు రంజిల్లునట్లుపన్యసించిరి. పిమ్మట యిల్లెందు మిడిల్ స్కూల్ బాలభటులచే శ్రావ్యముగ గానము చేయబడిన భారతీయగీతము సభ్యుల మనముల నుల్లసింపజేసెను. అధ్యక్షుని అంత్యోపన్యాసమునకు పిమ్మట సంగీత కాలక్షేపముతోను తేనీటివిందులలోను కార్యక్రమము ముగింపబడియెను.

ఖంట్వాడాలో దసరా పండుగలు

ఎల్లి

గత విజయదశమీ సందర్భమున ఇచ్చటి హనుమాన్ వ్యాయామశాలయొక్క వార్షికోత్సవము చాల వైభవముగా జరిగినది. హైదరాబాదు హైకోర్టు శ్రీయుత వినాయకరావు ఎల్. ఎల్. బి (ఆనర్సు) బారిష్టరుగారు పెద్దరాజామునుండివచ్చి జాతీయగీతము గానముచేసిరి. బాలుర ఖేలనములు, ప్రదర్శనములు మున్నగునవి జరిగెను. వ్యాయామములలో గెలుపొందినవారికి బహుమానము లియ్యబడినవి. ... ఎం. ఏ గారు వ్యాయామముల ప్రాముఖ్యమునుగూర్చి యుపన్యసించిరి. రజితపతకములు కొందరు కార్యక్రమముల అధ్యక్షుడొసగి బహూకరించెను. శ్రీశంకరరావు చితకొండిచ్చిన ౧౦౦ లు వ్యాయామశాలకు అర్పింపబడినవి. ఈ సందర్భమున పాల్గొనుటకు ... నాయుడు ... శ్రీయుత వెంకటనరసయ్య ఎం.ఏ. ఎల్.టి గారును చూచి ఎంతయు ప్రోత్సహించిరి. వీరంతయు ప్రశంసాపాత్రులు. క్రొత్త సంవత్సరమునకు గాను కార్యనిర్వాహకులు ఎన్నుకొనబడిరి.

ఔరంగాబాదు

ఇచ్చటి జమీయతు జ. మా. గ్రంథాలయము వారు విజయదశమీ సందర్భమున తమ నూతనమందిరమున గొప్ప సమావేశము జరిపిరి. గ్రంథాలయ మందిరము ప్రశంసనీయమగు రీతినున్నది.

తుల్జాపురము

ఇచ్చటి భవాని దేవాలయము విఖ్యాతమైనది. దీని దర్శింపుటకు శ్రీబరోడా మహారాణీ చిమ్నాబాయి గాయక్వాడుగారు నవరాత్రములలో వచ్చిరి. దీనహీనులకు విరివిగా దానధర్మములు జరిగెను. దేవాలయపు కమిటీవారికి ప్రాకారనిర్మాణమునకై రు ౧౦౦౦ లు దయచేసిరి. తరువాత షోలాపురము మార్గమున వెళ్లిపోయిరి. పోలీసు ఏర్పాటులు బాగుగా నుండెను.

దసరా

ఇచ్చటి దసరాలో నిరుటియంత ప్రజాసమూహము చూడకపోయినను, పోలీసువారు, ఆంబాదాస్ రావు వకీలు గుల్బర్గా అనువారి తలపైన లాఠీ చెప్పకొట్టిరి. గణపతిరావు పూజారిగారి మస్తకముపైన ... దెబ్బలు తగిలినవి. అనేకులు ... అంతేకాక ... అధిక హానిచేసినవి ... యిట్టి చర్యలనొనర్చిన ... జరిగినవి.

బజారువిలేఖరుడు

దామరచర్ల ప్రాథమిక పాఠశాల

వార్షికోత్సవము

(ఒకవిలేఖరి)

నాగార్జున; ౧౮-౧౦-౩౩

ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము శ్రీయుత ప్రాణం బాపిరాజు కవులవారి యధ్యక్షతను ౧౦ వ అక్టోబరు ౧౯౩౩ న జోగిపేట మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యధ్యక్షతన జరిగెను. ప్రాతఃకాలమున బాలబాలికలతో సహా పాఠశాల (అలంకరింపబడిన) ప్రవేశింపజేసిరి. బహుమానములు యీయబడెను. ఆవరణలోను ఉపాధ్యాయులు పరిశుభ్రముగా బోధనలు, గ్రామపురజనులు మున్నగువారు పెట్టబడి శ్రీకృష్ణుని చిత్రము ... అలంకరించిరి. పుష్పమాలాలంకృతులై చైత్ర ప్రాతఃకాలనివారణ యువజనుల ప్రారంభోపన్యాసము ఆధునిక విద్యావిధానమును గురించి యుండెను. వారు అధికారి అనధికారి భేదములేక ఉపాధ్యాయ రహితమై యుండవలెనని తమ గీతలలో బోధింపవలెనని వ్యష్టిబోధనకన్న సమిష్టిబోధనయే శ్రేష్ఠమని యచ్చెప్పిరి. సమయానుకూలమైన పాటలు:— మొదటి తరగతి (సంకలనము) ను గురించి శ్రీ అన్నపూర్ణాబాయిగారు జరిపిరి. పాఠముపద్ధతి ప్రకారము బాగుగా నిర్వహించి యువ ఉపాధ్యాయులకు రామచంద్రారెడ్డిగారు ఉపన్యసించిరి. రాజలింగము జరిపిన విద్యార్థుల పరీక్షాఫలితములను గురించియు, వ్యవసాయపు బాగోగులను గురించి బాలుర వ్యాసముల జదివిరి. సభా కార్యక్రమమునందు సింహాసనము (అన్నదానము) జరిగెను. ఇందు వెంకటరావు విద్యార్థి మాస్టరు పాత్ర ప్రశంసనీయమైనది... విద్యార్థులు "ప్రయోజనము" అను వ్యాసమును నారాయణరెడ్డి పట్వారిగారు పెద్దలయందలి జదివిరి. సర్కారు విద్యాశాఖ విధింపబడిన "భారతీయ ... " ను విషయమును శ్రీ శ్రీనివాసరావుగారు సవిమర్శనముగా చదివించి యుపన్యసించిరి (స్కూల్ రిపోర్టు) పాఠశాల నివేదికను మా॥ జమాఖాన్ సా॥ గారు వినిపించిరి. తర్వాత యధ్యక్షుల యంత్యోపన్యాసముతో, కార్యదర్శిగారి కృతజ్ఞతతో సభ ౧-౫ గంటలకు ముగిసెను. అనాడు రాత్రి (౮) గంటలకు (ఇనస్పెక్టర్) బాలుర వినోదములు బహుమానములు జరిగినపిమ్మట ౧౧ గంటలకు సభయొక్క యంతిమ కార్యక్రమము సమాప్తమైనది.—

మలద్వారములేని మగశిశువు

(ఒకవిలేఖరి)

కొండపాక; ౧౮-౧౦-౩౩ ఫ:—

గడచిన ౭ వ అక్టోబరు ౧౯౩౩ వ తేది శనివారమునకు సరియగు ఆశ్వయుజ బ ౮ శనివారమునాడు శ్రీమాన్ శ్రీపెరుంబూరు లక్ష్మీనరసయ్యగారి గృహమునందు ఒక మగశిశువు జన్మించియున్నాడు. ఆశిశువు చిన్నకొమ్ము కాపురమునకు పరాంకుశం నరసింహాచార్యులగారి కుమారుడు. ఆశిశువు పుట్టిన రెండవదినముగ పగలు ౧ వరకు మలము బయలువెడలనందున ఏమి కారణమని పరీక్షించిచూడగా మలద్వారము కానరాక అందుకు ... నిండుగ బిగ్గరగ ఏడ్చుచు వ్యాపించి గుదమార్గము మూసివేయబడియుండెను.

ఇంటివారలకు ఏమియు తోచక వీర్యక్షుర మంత్రసానులను పిలిపించి కత్తిరించుమని ప్రోత్సహించిరి. కాని నాయుడు ... నాగన్న ... తర్వాత దేవరకొండలో డాక్టరు ... చేయించవలెనని ... తర్వాత మా॥ రా॥ శ్రీ శ్రీయుత ... డాక్టరుగారి కి ... పిలిపించిరి. ...

మేవాను విప్పెని తగిన ద్రవ్యము వొప్పించుకొని ఆపరేషను చేసి పిల్లమార్గమును కనబరిచిరి తోడనే ఆశిశువు కడుపుబ్బు జారి కేచుమని ఏడ్వసాగెను. సదరు డాక్టర్ గారికి ౨౦ రూపాయలు మరియు (౧౫౦) సమర్పించి యుండిరి సదరు (౮) దినములు ఆపిల్లను ప్రాణి చేతనుండ్నకనలన అక్కయముజ ౧౧ శుదయాం మాసించి యున్నాడు. ఆ శిశువు తల్లిమరియు, ఆక్కడ బాయామలు వేళ సమర్పణము యిదియున్నారు. సదరు పిల్లవాని జాతకాము. వెలా కామారెడ్డి పరీక్షించగ, మహాగొప్పవాడని నుడివినాని (౮) దినములే ఈభూమియందుండి తల్లిదండ్రుల సమాధమునకు వచ్చి యున్నాడు. సదరు తల్లిదండ్రులు మరియు దాయాదులు తమ మేళ్ళరము తీర్చగా!

కాల్వలమీది నౌకర్లకు అధికారము

రైతులకు నీరు లభింపకుండుట

పాలేరు ప్రాజెక్టు విషయమున ఒక మొఱ

మహోన్నత ప్రభుత్వమువారు దయామయులు, రాజ్యాభిమానులు, కాలానుగుణ్య ప్రవర్తకులు స్వార్థహితులు రైతుల క్షేమాభివృద్ధిని గురించియు ఆహర్నిశలు జింతించి పాటుపడువారని నడుపుటకు తార్కాణముగా వారిచే నిర్మింపబడిన ఘనకార్యములే నిదర్శనములు. వారి యుదార భావమును చాటుచున్నవి. శ్రీవారు తోయపూరితములై ప్రవహించు పెక్కు నదీనదములకు కట్టలుగట్టి నూతన విశాల తటాకముల నిర్మించుటజూడ ప్రభువుగారి ముఖ్యోద్దేశము ప్రజాపోషణయేయని తేటపడగలదు. అట్టిచో పాలేరు ప్రాజెక్టుక్రింద వ్యవసాయదారుల ప్రకృతిస్థితి కడు దైన్యముగను అధ్వాన్నముగను నుండుటకు కారణమేమి?

పాలేరు ౧౦ సంవత్సరములనుండి ఎన్నడుకట్టుబడ్డదో యని ఎదురుచూచిగా చూచిగా చివరకు ౧౯౨౯ సంవత్సరమున పనికి పూనుకొనగా దాని యత్నము పైన చర్యారంభించి ఇప్పటి నుండి వాని పల్లె నేలకొండపల్లి మొదలగు గ్రామముల రైతులను పాలేరు ప్రాజెక్టు నడుచుట తిన్నగ్నియముకు కాల్వలు మాత్రము తయారైయున్నవి ఇంకను కొన్ని కాల్వలు అడ్డిల రోడ్డులకు కట్టవలసిన తూములు తయారుకాలేదు. కాని సర్కారు అధికారులు అనగా ఆబ్కారీవారు సిరు కట్టుచున్నారు, ఇరిగేషను శాఖవారు యీవేళ పూర్తిగ అచ్చుకట్టవలెను లేనిచో కట్టు నకారిక చేయుచున్నారు. కాబట్టి ఒక సంవత్సరమే రైతులుగల సొంతము మాగాణి అచ్చుకట్టుటకు ప్రతి రైతుచే ఇష్టా నిష్టాలు ప్రత్యేక చర్చించి రైతులు ఒప్పుకొన్నట్లు వ్రాయించుకొనుచు పెక్కు యుక్తులతో సిద్ధమైన రైతుల మెట్టభూములను మాగాణి అధికారులు ఒప్పుకొనిరి. అచ్చుకట్టు కట్టించుకొనుటకు రైతులు సిద్ధముగ నుండగా వారికి మంచిదనుకొని యున్నారు. కావున యిప్పుడు పెట్టిన సిద్ధముగ చేయవలసినది. వియున్న ప్రస్తుతము మాత్రా అచ్చుకట్టు కట్టవలెననియు నన్న రైతుల మనస్సులు ఇట్లు కలవరపడుచున్నవి ఈ ప్రాంతములోని రైతులు ఎట్లైనను తమ భూములను కట్టుబడి ౧౦—౨౦౦ రూపాయలు తీసుకొని సిద్ధముగ నుండిరి నిరు పదేండ్లపూర్వము జేయవలసినది. ఎక్కడ చూచినా పాటుపడి ఎక్కడచూచినా ఆబ్కారీ ఇరిగేషను శాఖలవారే కనబడిరి. కాని నిరుపయోగముగా ఉన్న తీరము ఏమియు చెప్పుడి. అధికారులైనను తొలగి మాట్లాడరు. కాల్వలపైన ఉన్నవారే అధికారులైనారు. పెద్దలు గ్రామములో చెప్పినవారి బోలెడు అనుమాత్రమే నీరు వదలుచున్నారు. ఈ మా కష్టముల బాధలో నీరు లేదనియును. సదరు పటేల్ పట్వారీలు వినుముటకు కాల్వ చిన్నదనియు మరింతయు పట్టవలెనని ఆబ్కారీవారు సాకు చెప్పుచున్నారు! చిన్న కాలువలోనే ఎంత పెద్దవారైన ఏమాత్రము నీరు రాదు. నిరర్థకముగ నా పొలమునకు నీరు రానందున ఏమి రైతులయినను చెప్పుటకు అవకాశము కలిగియుండలేదు. ఇంతియేగాక ఏకవ్యంగ్యముగా పెద్దలు గ్రామాధికారులైనను మరియు ఇతర అధికారులైన నీరు పొందిన తరువాత కాలువ అధికారులు ఆజ్ఞాపించిన తరువాత మా తీరు అధికారులు కాల్వలమీద వచ్చి మాచి ..... అహా! వారు వెళ్ళి

ముగా పొందుచున్నది. ఇట్టి సుభిక్ష సమయమున వ్యవసాయము చేయక సర్కారువారిచ్చు తీసుకొని గూడ రైతులు సోమరులై అచ్చుకట్టు కట్టలేరని చెప్పుటకు తఖావీలకు తరిగియున్నను పెక్కు బాధలు పెట్టుచున్నారు కాని ఇరిగేషను అధికారులు అయినను మరియే అధికారులైనను వినలేక కాల్వ తెగి నిలిపివేయు దినములలో దర్శనమివ్వరు. ఇరిగేషను శాఖాధికారులు కాల్వలలో నీరువదలిన నాడు మాత్రమే దర్శనమిచ్చి, ఈతెగను ఎందుకు తెగినది. ఇదివరకు పాడాయెను. సర్కారు నిర్ణయముగా మా మాగాణిలోనుంచి ప్రవహించుచున్నది' అని ప్రమాణపూర్వక పంచనామాలు మరమ్మతు చేయుటకు, పొలములో నీరులేక అరణ్యరోదన మొనరించు రైతులు మాములు పరివారా యున్నదని వ్రాసి జ్ఞాపకముగా విడిచి పోవుదురు. ఇట్లు వారు మరింత శోకము చేయుచున్నారు. ఇది ఇట్లుండగ క్రొత్త అచ్చుకట్టు కట్టనారంభించిరి మాపేరనాయుబట్టే ౧౧ ఎకరా కొత్త నీరు కట్టవలెనట' అంచు యీసంవత్సరము పాత రైతుల క్రొత్తమాగాణి సొంతము అచ్చుకట్టు కట్టని తీరుకు మాఫీ యిచ్చకపోగా ౧౧ ఎకరాలకు ౫౦ రు॥ శిస్తు కట్టుచుండిరట! ప్రతిసంవత్సరము ఒక్కొక్కరి నొప్పి జీవనదియైన కృష్ణవేణి కాల్వ క్రింద సేద్యమొనరించు సారవంతమైన భూములకు ఎకరాకు ౬—౫౦ శిస్తుకలిగియుండగా కృష్ణా కాల్వ యొక్క పిల్లకాల్వలోని పిల్లకాల్వల క్రింద ఉన్న పాలేరు ప్రాజెక్టుక్రింద సేద్యమొనరించు మెట్టభూములకు ఎకరాకు ౧౧—౫౦ శిస్తు రైతుకు భారముకాదా. మెట్టవ్యవసాయము పోయి మాగాణి యొండిపోయి ఉభయభ్రష్టత్వము కిట్టుటకు

సుముఖతయు సంకేతముగలదా! ఇరిగేషను అధికారులకు మాత్రమే గాదా పైన ఉత్తరంకొరకేలోగూడ ఆలక్ష్యము చూపిరి. కాని కాల్వ తెగుటనుంచి యిరువది దినములనుంచి పూర్తిగా నీరురాక పైరులు ఎండిపోవుచున్నవి. ఇట్టి మధ్యదశలోయున్న ధాన్యము పెళ్ళు ౧౧ ఎకరాకు ౭—౫౦ పాలీలు. ఇక రైతు బాగుపడుటకు మార్గమేది? ఇట్టి విపరీతపరిస్థితులయందు ప్రభువుగారు సకాలమునకు నీరువచ్చుటకు ఆజ్ఞాపించి వారికి సరియైన వ్యవస్థచేయుటకొరకు ఎకరాకు ౫౦ శిస్తు తగ్గించుట తగిన ధర్మము.

ఇట్లు
ఒక విశేషుడు నేలకొండపల్లి

REG No. F. 45 Reg No M 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balkrishna Reddy.